



# ఏనుగబ్బాయి వివాహము

గరికిపాటి రామరావు

ఏనుగబ్బాయి వివాహమయి యెంతకాలమయిందో ఆకాలం మాట అనగా ఆమాట చెప్పిన లింగరాజు గారుగాని- ఆకథ జరిగినప్పుడున్న చరిత్రకారులుగాని- బుద్ధిమంతులుగాని- లేక పెద్దలుగాని ఆకథకు Time fix చేయలేరు కాని ఆనోట—ఆనోట పడి వంశపరంపరా అలా వాడుగ్గా వస్తోంది వినోదంగా వుంది. నవ్వు కీలుగా వుంది

లింగరాజుగారికి తొంభయిసంవత్సరాలు దాటినా, వెళ్ళాకోళాలు—ఎకచకాలు మానేశేవారు కారు నడవడానికి మూడోకాలు సహాయం కావలసివచ్చినా నేత్ర దృష్టి పోయి మళ్ళీ వచ్చింది దంతపటుత్వము బాగా వుంది ఇప్పటికిని భోజనానంతరం పూటకు శేరురాళ్ల లాంటి శనగలు నవిలి మ్రింగి హరాయించుకుంటూ యుండేవాడు. ప్రతిదినము రాత్రి భోజనానంతరం నులక కుక్కిమంచం. అందుమీద ఓపల్చాటి రెండురెక్కల దుప్పటి తలక్రింద భోప్పకట్ట యెత్తు బెట్టుకోడానికి. జానెడుమీద బహుశః మూడునాలుగు అంగుళాల పొడు గుండు చుట్టముక్క—కట్టెడునిప్పు—ఓగుండిగెడు నీళ్లతో నిద్రకు తయారయ్యేవాడు అలా తయ్యారయ్యేడంటె అయకుమార్తు వెంకన్నగారి పిల్లలుకూడా తాత వద్దకు చేరేవాండ్లు అప్పుడే వాళ్లతస్సాగొయ్య వూరుకోనేవాండ్లా, వకచోట కూర్చునేవాళ్లా చిచింద్రీలు—తూటాలు. అచుట్టముక్కయినా తగలెయ్యనీరు—తాతని బాగా పటుత్వమున్నవాడుగనుక వయస్సులో పెద్దవాడయినా ఆకాలపువాడు గనుక మనిషి భారీగా యుంటాడు మనుమలు మీదయెక్కి త్రొక్కుతూ యుంటే నల్లులు ప్రాకినట్లు—దోమలు వాలినట్లు యుందేమిరా యని అంటూ యుండేవాడు ఒకొక్కప్పుడు లింగరాజుగారు చిన్నప్పుడు మంచి విద్వాంసుడయినట్లుగా మనుమలతోటి చెప్పుతూయుండేవాడు. మనుమలు పెరిగి పెద్దవాండ్లవుతూయున్నారు లింగరాజుగారు, ఆయన తాతలతండ్రులనాటి ప్రాచీన గాథలన్ని—అప్పట్లో లభించిన కరువులు—తటస్థించిన యుత్పాతాలు—జరిగిన వింతలు—తాను విన్నంత—కన్నంత—తెలుసుకున్నంతవరకు మనుమలకు చెప్పుతూ వినోదించుచు—వాండ్లను వినోదపెట్టుతూ యుండేవాడు. సర్దు మణిగి విన్నంతసేపు విని ఊ కొట్టుతూనే నిద్రపొయ్యేవారు—చాపమీద వకరు—తాత ప్రక్కలో వకరు—కాళ్లతట్టు వకరు—బొజ్జమీద వకరు—యిలాగ్గా పండుకొని వాండ్లందరికి నిద్రట్టేందాకా లింగరాజు కథలు చెప్పుతూ యుండేవాడు

అది శరత్కాలము—శరత్కాలచంద్రుడు మంటనుండి చంద్రికలు వెదజల్లుచున్నాడు మామూలుప్రకారం లింగరాజుగారు యింటియుందు పెరట్లో చల్లగాలికి మంచంవగయిరా బాణాసంచాతో తయ్యారయ్యాడు—మనుమలుకూడా Ready

మ—తాతా, యివ్వాళ మంచి కథ చెప్పాలయ్యా.

లిం—వెధవల్లారా—కదలు చెప్పు తాతా కథలు చెప్పు తాతా యని వేధించుతారు, విని తొంగవరు,

మొదలెట్టాక నిద్రోతారు కథల్లేవు గిథల్లవు వెన్నెల్లో చక్కా అల్లరి లేకుండా పడుక్కోండి

వ —అల్లా కాదయ్యోయి. చెప్పకపోతే చూడు బుర్ర రామకీర్తనే

లిం —ఓరి పెధవల్లాలా అప్పుడే అంతవాండ్లయ్యారురా? చెప్తా వినండి—నిశ్శబ్దంగా వుండాలి

నిశ్శబ్దం

లింగరాజుగారు కథ మొదలెట్టారు ఒకే అది మహారణ్యం—ఎంత వెడల్పుందో—ఎంత పొడుగుందో చెప్పటం దుస్సాధ్యం మధ్యమధ్య పర్వతాలు అక్కడ నివసించ వాండ్లంతా కొండ దొరలు, అడవిమృగములు—వానరమూకలు—మొదలయినవి వెంకన్నదొర కొండ జాతులవాండ్లకి దొర రంగన్నదొర వెంకన్నదొర కుమార్డు రంగన్నదొరకు మూడుసంవత్సరాలు దాటి నాలుగుసంవత్సరాలు వచ్చాయి అప్పటికే మొండు ముక్కిలా వుంటాడు మీరలెనా పెధవ—గాలి సోకితే తల క్రిందవుతారు వాడినాన్న వాడిని బహుగారాబంగా పెంచుతూయున్నాడు, వక్కడే అవడంచాత వెంకన్న దొరకు రెండు యేనుగులున్నాయి వకటి మొగది వకటి ఆడది రంగందొరకి పది పన్నెండుసంవత్సరాలు వచ్చాక ఆడయేనుగుకు వక పిల్ల పుట్టింది

అభ్యాసం కూసువిద్యా అన్నాడు ప్రతిరోజు పిల్ల యేనుగును సద్దాగా ముద్దాడుతూ దాన్ని యెత్తుకొని తిరగడం ప్రారంభించాడు రంగందొర రంగానికి యీడు వచ్చినకొలది ఏనుగుపిల్లకూడా పెద్దదయింది. కాని రంగం యెత్తుకుతిరగడం మానలేదు ఏనుగు యెత్తు కుదిగింది కనుక నడిచేది కాదు రంగం యెక్కడికి వెళ్లుతూయున్నా యేనుగును యెత్తుకొని పోవాలసిందే ప్రతివాండ్లకి వింతగా యుండేది ఇల్లా యేనుగును యెత్తుకు తిరిగేవాండ్లు అంతకు పూర్వపు వాళ్లల్లో యెక్కడా లేరు పురాణగాథల్లో వినలేదు. కొంతకాలానికి రంగాన్ని అందరు—ఏనుగబ్బాయి—ఏనుగబ్బాయి అని పలవడం ప్రారంభించారు కాని రంగం పుడుక్కనే వాడు కాదు అదేదో గొప్పపదవిలాగ ఏనుగ బరువుతో బాటు ఆబరువు కూడా మోస్తూయుండేవాడు రంగం తల్లి రంగాన్ని ముద్దుముద్దుగా ముద్దు అని పిలుచుకునేది ముద్దుకు ముప్ఫయియేండ్లు వచ్చాయి పిల్లయేనుగు పెద్ద యేనుగయింది అప్పటికి ముద్దు యేనుగును మోయడమే గాని—నడవనీడు ముద్దుని వివాహం చెయ్యాలని తలిదండ్రులనుకున్నారు ఇంత బలంగల ముద్దుకు బలంగల పిల్ల యెక్కడ తటస్థపడతుందా అని అనుకున్నారు పెండ్లి కాదని దిగులుపడ్డారు ముద్దు మదనకామేశ్వరీ లేహ్యం గాని—నారసింహ లేహ్యంగాని ద్రాక్షసవ్యం లేహ్యం గాని పుచ్చుకోలేదు బలం రావడానికి అదంతా

Practice

పల్నాడులో మంచి వీరులు విక్రమవంతులు వున్నారు ఒక వీరుని యింట్లో ఆడపిల్ల పుట్టింది ఆపిల్లకి మాణిక్యం అని పేరు బెట్టారు మాణిక్యం దినదిన ప్రవర్ధమానమవుతూయుంది మాణిక్యానికి పదిసంవత్సరాలు వచ్చాక వాళ్ల గేదె యీనింది మాణిక్యం ప్రతిరోజు ఆగేదె దూడను యెత్తుకు తిరిగేది మాణిక్యానికి పదహారు పది హేడు సంవత్సరాలు వచ్చినా గేదెదూడను దింపదు గేదెదూడ నడవదు కొంతకాలానికి గేదెదూడ గేదె అయింది మాణిక్యాన్ని అవూరివారంతా గెదెపిల్ల గేదెపిల్ల అనిఅంటూ యుండేవారు ముద్దుగా ఆ పెంపు వక Title లాగయున్నది అలా పిలిపించుకోవడం యుక్త వయస్సు వచ్చిందిగదాయని వివాహం చేయుటకు వరుణ్ణి వెదుకుతూయున్నారు తలిదండ్రులు. తగిన వరుణ్ణి వెతకడానికి పెద్దలను పంపారు

కలిసివస్తే యేనుగబ్బాయి వివాహం చెయ్యాలని వాళ్లనాన్న సమస్త పదార్థాలు సమకూర్చాడు ఆకాశమంత పందిళ్లు—భూదేవంత అరుగులు వేయించారు. ముందుగానే బంధువులను పిలిపించుకున్నాడు. సంతోష

తిరంగాలమధ్య ప్రాగుతున్నాడు వివాహం కలసి రావడానికి కాలముకు యెదురు చూస్తుయున్నాడు ఓనాడు యేనుగబ్బాయి యెప్పటిమాదిరిగానే ఏనుగు నెత్తికొని వూళ్లోకి షికారువెళ్లాడు పల్నాటినుంచి పోయిన పెండ్లిపెద్దలా చిత్రమును చూచారు బలే తగినసంబంధం దొరికినదనుకున్నారు కులగోత్రములు చూడ కూడదనుకున్నారు మనఅదృష్టం పండిన దనుకున్నారు ఉప్పొంగిపోయారు కతిపయదినాలకు పల్నాడు వెళ్లి గేదెపిల్ల తలిదండ్రులతో చెప్పారు మనుము విషయమై దైవకృప కలసి వచ్చింది వియ్యాలవారిరువురు తాంబూలా లుచ్చుకున్నారు లగ్నములు పెట్టుకున్నారు శుభలేఖలు వ్రాసికొన్నారు లగ్నసమయానికి పెండ్లికుమార్డు యేనుగును యెత్తుకువచ్చాడు




పెండ్లికూతురు గేదె నెత్తుకువచ్చింది అంతా వినోదంగా చూస్తున్నారు వివాహం శాస్త్రసమ్మతంగా జరిగింది అందరు నవ్వుకున్నారు దేవతలు సంతోషించి కుసుమవృష్టిని కురిపించారు యక్షగంధర్వులు పాటలు పాడారు రంభాదికాంతలు నాట్యం చేశారు బ్రహ్మ దీవించాడు అసురులు భయపడ్డారు ఏనుగబ్బాయి వివాహమయిందని కొంత దొరలు దొరసానులుఆనందించారు గేదెపిల్ల పెండ్లిఅయిందని పల్నాటివారు సంతోషించారు. తగిన సంబంధమనుకున్నారు సంబంధములో అవకతవకలు లేవనుకున్నారు ఎగుడుదిగుడులు యేమీలేవనుకున్నారో ఇంక పడుకోండి పొద్దవల్లాలా చాలు యీకథ అన్నాడు లింగరాజు కథ కంచికి పోయింది

---

## ఏజెంట్లకో మాట

మీ మీ ప్రాంతాల్లో "వినోదిని"కి ఎవరైనా చందాదారులుగా చేరదలచుకుంటే వాళ్లతో స్వయముగా మా కార్యాలయానికే సం|| చందా సొమ్మును మనియార్డరు ద్వారా పంపేట్టు చెప్పాలి. ఏజెంట్లుమాత్రం చందాదారుల్ని చేర్పించపరాదు. సం|| చందా స్వల్పం కాబట్టి చందాదారులను చేర్చుటలో కమీషను ఇవ్వడం దుర్లభం.